




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
సెప్టెంబరు 26, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# తెలంగాణలోనూ సీఎం బ్రేక్‌ఫాస్ట్

**వచ్చే ఏడాది నుంచి పథకం అమలు చేస్తాం: సీఎం రేవంత్**

**తమిళనాడులో ఈ పథకం నా హృదయాన్ని తాకింది**

**కరుణానిధి స్ఫూర్తితో స్థానిక ఎన్నికల్లో 69 శాతం రిజర్వేషన్లు**

**ఓబీసీలకు 42 శాతం, ఎస్సీ,ఎస్టీలకు 27 శాతం అమలు**

**చెన్నైలో 'విద్యలో ముందంజలో తమిళనాడు' : ముఖ్యమంత్రి రేవంత్**

హైదరాబాద్: తమిళనాడులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో అమలు చేస్తున్న 'సీఎం బ్రేక్‌ఫాస్ట్'పథకం తన హృదయాన్ని తాకిందని, వచ్చే ఏడాది నుంచి తెలంగాణలో కూడా ఈ పథకాన్ని ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తమిళనాడు ప్రభుత్వ ఆహ్వానం మేరకు చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన 'విద్యలో ముందంజలో తమిళనాడు'కార్యక్రమానికి ఆయన హాజరై ప్రసంగించారు. అన్నాదురై, కరుణానిధి, కామరాజ్ వంటి గొప్ప యోధులు జన్మించిన రాష్ట్రం తమిళనాడు అని కొనియాడారు. కరుణానిధి విజన్‌ను స్టాలిన్, ఉదయనిధి అమలుచేస్తున్నారని అభినందించారు. 'మేం కరుణానిధిని స్ఫూర్తిగా తీసుకున్నాం. మా రాష్ట్రంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీలకు 42 శాతం.. ఎస్సీ, ఎస్టీలకు 27 శాతం.. మొత్తంగా 69 శాతం రిజర్వేషన్లు ఇవ్వబోతున్నాం'అని వెల్లడించారు. ఎన్నో శతాబ్దాల నుంచి తమిళ, తెలుగు రాష్ట్రాలు, ప్రజల మధ్య సాంస్కృతిక, చారిత్రకంగా బలమైన సంబంధం ఉందని గుర్తుచేశారు. సామాజిక న్యాయం అమలులో తమిళనాడు, తెలంగాణ



మధ్య సారూప్యతలున్నాయని సీఎం అన్నారు. మద్రాస్ స్టేట్ ముఖ్యమంత్రిగా పనిచేసిన కామరాజ్ నాడు తీసుకువచ్చిన విద్యా విధానాన్ని దేశం నేడు అనుసరిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ.. కామరాజ్ ప్లాన్‌ను (మిగతా 2వ పేజీలో)

# స్కందమాత అమ్మవారు



నవరాత్రులో ఐదవ రోజు
స్కందమాత అమ్మవారిని ఆరాధిస్తారు.

తారకాసురుడు అనే రాక్షసుడు దేవతలపై దాడి చేయడం వల్ల, ఆ రాక్షసుని అంతం చేయడానికి, దేవతలు శివుని సహాయం కోరారు. అందువల్ల, పార్వతీ అమ్మవారు శివుని సంతానాన్ని కోరుతూ తపస్సు చేశారు. శివుడు ఆమె తపస్సును అంగీకరించాడు, ఆమెకు కుమారుడిగా కార్తికేయుడు జన్మించాడు. ఈ విధంగా, పార్వతీ అమ్మవారు స్కందమాతగా పిలువబడతారు. పెరిగి పెద్దవాడైన కుమారస్వామికి తారకాసురునికి శివ, పార్వతుల బిడ్డనైన తన వల్ల తప్ప మరణం లేదన్న విషయం తెలుస్తుంది. కుమారస్వామి దేవతల సేనకు అధ్యక్షుడై తారకాసురుడిపై యుద్ధం ప్రకటించి, అతణ్ణి సంహరించడానికి సిద్ధమవుతాడు.

ఆ సమయంలో పార్వతీదేవి దుర్గా అవతారం పొంది కుమారస్వామిని దీవిస్తుంది. అలా తారకాసుర సంహారం చేస్తాడు కుమారస్వామి.

భక్తులు స్కందమాత అమ్మవారిని ప్రార్థిస్తే శాంతి, సంతోషం, సంతానం లాభం, కుటుంబ రక్షణ కలుగుతాయని విశ్వాసం. ఆమె పూజలో తెల్ల పుష్పాలు సమర్పించడం శ్రేయస్కరం.

మంత్రం:
"ఓం దేవీ స్కందమాతాయై నమః"
సాధారణంగా 108 సార్లు జపిస్తారు.

ఆర్టిస్ట్, రైటర్ :
బద్దుల కృష్ణ సాయి యాదవ్




**ఇక గ్రూప్-2, గ్రూప్-3 నియామకాలు!**

**పండుగ తరువాత కెటిఆర్ అరెస్టు!**
**పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**



**హైదరాబాద్ మెట్రో విస్తరణను కేంద్రం అడ్డుకోవడం లేదు ::: కిషన్‌రెడ్డి**



# సర్కారువారి మెట్రో

**ఎల్ అండ్ టీ నుంచి ప్రాజెక్టు తొలిదశ స్వాదీనానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం**

**రూ. 13 వేల కోట్ల ఆ సంస్థ రుణ భారాన్ని మోసేందుకు అంగీకారం**

**మెట్రోరైల్ లిమిటెడ్‌లో ఈక్విటీ కింద రూ. 2 వేల కోట్ల చెల్లింపునకూ ఓకే**

**సీఎం రేవంత్ సమక్షంలో ఆ సంస్థ చైర్మన్‌తో భేటీలో ఏకాభిప్రాయం**

**రవాణా కార్యకలాపాల నిర్వహణ నుంచి నిష్క్రమిస్తున్నట్లు తెలిపిన ఎల్ అండ్ టీ**

హైదరాబాద్: హైదరాబాద్ మెట్రోరైల్ ప్రాజెక్టు తొలి దశను ఎల్ అండ్ టీ గ్రూప్ నుంచి స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఎల్ అండ్ టీకి ఉన్న రూ. 13 వేల కోట్ల రుణ భారాన్ని మోసేందుకు ముందుకొచ్చింది. అలాగే ఎల్ అండ్ టీ మెట్రోరైల్ హైదరాబాద్ లిమిటెడ్‌లో ఆ సంస్థకు ఉన్న ఈక్విటీలో రూ. 2 వేల కోట్లను వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద చెల్లించనుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఎల్ అండ్ టీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.వి. సుబ్రమణ్యన్ మధ్య జరిగిన కీలక సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో 2024 నవంబర్ నుంచి ఈ విషయంలో కొనసాగుతున్న ప్రతిష్టంభనకు తెరపడింది.

**మెట్రో విస్తరణ వేళ..**

మెట్రో రెండో దశ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా



(మిగతా 2వ పేజీలో)

# స్థానిక పోరుకు ఎస్ఈసీ సై

**సర్వం సిద్ధం చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం**

**ప్రభుత్వం నుంచి రిజర్వేషన్ల ఖరారు ఆదేశాలు, ఎన్నికలు ఎప్పుడు నిర్వహించాలో తేదీలతో లేఖ అందిన వెంటనే షెడ్యూల్, నోటిఫికేషన్ జారీకి సన్నాహాలు**

**ముందుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు.. ఆ తర్వాతే పంచాయతీలకు...**

**నేడు సీఎం రేవంత్‌తో పీఆర్ శాఖ ముఖ్య కార్యదర్శి, పీఆర్ డైరెక్టర్ భేటీ అయ్యే అవకాశం**

**ప్రత్యేక జీవో జారీపై స్పష్టత వచ్చే అవకాశం**




హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) సర్వం సిద్ధం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రిజర్వేషన్ల ఖరారు ఆదేశాలు, ఎన్నికల తేదీల నిర్వహణపై లేఖ అందిన వెనువెంటనే ఎన్నికల షెడ్యూల్‌తోపాటు నోటిఫికేషన్ జారీకి రెడీగా ఉంది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నందున తమకు రాజకీయంగా ఉపయోగపడే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు ముందుగా జరపాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ ఉన్నట్టు తెలుస్తోంది. ఆ తర్వాత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని యోచిస్తున్నట్టు సమాచారం. అందుకే ముందుగా మండల, జిల్లా పరిషత్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి, 18 నుంచి 21 రోజుల్లో ఎన్నికలు పూర్తి చేసేందుకు ఎస్ఈసీ ఏర్పాట్లు చేస్తున్నట్టు

(మిగతా 2వ పేజీలో)

# వృద్ధులకు ఆసరా- రాచకొండ భరోసా

**రాచకొండ పోలీస్ కమిషనరేట్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ తో కలిసి సీనియర్ సిటిజన్స్ కోసం "గోల్డెన్ కేర్ -మన కోసం శ్రమించిన వారికి మన సంరక్షణ" అనే కార్యక్రమాన్ని ప్రారంభం**





రాచకొండ పోలీస్ కమిషనరేట్ మరియు రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ (RKSC) సంయుక్తంగా "గోల్డెన్ కేర్ – మన కోసం శ్రమించిన వారికి మన సంరక్షణ" అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించాయి. ఈ కార్యక్రమం ద్వారా రాచకొండ కమిషనరేట్ పరిధిలోని వృద్ధ పౌరులకు సంరక్షణ, రక్షణ మరియు గౌరవం అందించడమే ప్రధాన లక్ష్యం. రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు తెలిపారు. సుధీర్ బాబు మార్గదర్శకత్వంలో, ఈ కార్యక్రమం వృద్ధుల కోసం నియమిత పర్యటనలు, నైతిక సహకారం, సైబర్ భద్రతపై అవగాహన, SOS సెటప్, వైద్య మరియు అత్యవసర సహాయం కోసం ఆసుపత్రులతో అనుబంధాలు, అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలపై మార్గదర్శనం (వైద్య సహాయం, ఆరోగ్య బీమా) అందించనున్నారు.

అంతేకాక, రాచకొండ పోలీసులు వృద్ధులకు ఆర్థిక మోసాల నివేదనలో సహాయం, శారీరక లేదా మానసిక వేధింపుల కేసుల దర్యాప్తు జోక్యం, నిర్లక్ష్యం మరియు విడిచిపెట్టే సంఘటనల పరిష్కారం, కోల్పోయిన వస్తువులు లేదా తప్పిపోయిన వ్యక్తులను కనుగొనడంలో సహాయం అందిస్తారు. ఈ కార్యక్రమానికి చట్టపరమైన ఆధారాలు కూడా ఉన్నాయి, వీటిలో BNSS సెక్షన్ 144 వృద్ధులను పోషించకుండా నిర్లక్ష్యం చేసినవారిపై చర్యలు తీసుకునే విధంగా ఉంటుంది. అలాగే, మెయింటెనెన్స్ యాక్ట్ (సెక్షన్లు 4 & 5) వృద్ధులు తమ పిల్లల నుండి ఆర్థిక సహాయం పొందేలా అవకాశం కల్పిస్తుంది. వృద్ధులు సహాయం కోసం సీనియర్ సిటిజన్ హెల్ప్‌లైన్ –14567 లేదా రాచకొండ వాట్సాప్ నంబర్ – 8712662111ద్వారా సంప్రదించవచ్చు. ఈ సందర్భంగా కమిషనర్ ఆఫ్ పోలీస్, శ్రీ జి. సుధీర్ బాబు, IPS మాట్లాడుతూ –"మన వృద్ధులు సమాజానికి నిజమైన మూలస్తంభాలు మరియు జ్ఞాననిధులు. గోల్డెన్ కేర్ ద్వారా మేము భద్రత మాత్రమే కాదు, ఆప్యాయం, గౌరవం, ఆత్మీయతను అందిస్తున్నాం. రాచకొండ పోలీసులు ఎల్లప్పుడూ మీ కుటుంబ సభ్యుల్లా ఉంటారు." అని పేర్కొన్నారు. వచ్చిన సీనియర్ సిటిజన్స్ అందరికీ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి డీసీపీ మల్కాజిగిరి శ్రీమతి పద్మజ, ఐపీఎస్, ఎల్బీ నగర్ డీసీపీ శ్రీ ప్రవీణ్ కుమార్, ఐపీఎస్, భువనగిరి డీసీపీ శ్రీ ఆకాంక్ష్ యాదవ్, ఐపీఎస్, మహేశ్వరం డీసీపీ శ్రీమతి సునీత రెడ్డి, డీసీపీ క్రైమ్స్ శ్రీ అరవింద్ బాబు, డీసీపీ అడ్మిన్ శ్రీమతి ఇందిరా, విమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా రాణి, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, డీసీపీ sot రమణ రెడ్డి, ట్రాఫిక్ డీసీపీ మనోహర్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ జాయింట్ సెక్రటరీ శ్రీ శివ కారడి, చీఫ్ కోఆర్డినేటర్ శ్రీమతి సావిత్రి, శ్రీ సూర్యనారాయణ తో పాటు సీనియర్ అధికారులు, గౌరవనీయ అతిథులు, RKSC ట్రాఫిక్ మార్షల్స్ హాజరై తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా వృద్ధ పౌరుల కోసం భద్రతతో కూడిన, సహకారంతో కూడిన, సమానత్వ సమాజాన్ని నిర్మించేందుకు రాచకొండ పోలీసులు మరియు RKSC\T కట్టుబడి ఉన్నట్లు మరోసారి ధృవీకరించారు. ప్రతి వృద్ధునికి చేరుకునేలా నియమిత సమీక్షా సమావేశాలు నిర్వహించి, గోల్డెన్ కేర్ పరిధిని మరింత విస్తరించనున్నారు.

## ఘనంగా హనుమాన్ యూత్ అధ్యక్షులు నరేందర్‌గౌడ్ జన్మదినోత్సవ వేడుకలు

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని హాఫిజ్ పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కనక మామిడి నరేందర్ గౌడ్ జన్మదినోత్సవ వేడుకలు హఫీజ్ పేట్ గ్రామంలో నీ వారి నివాసం వద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ , యాదగిరి గౌడ్ ,బాలింగ్ గౌతమ్ గౌడ్ ,సంజీవరెడ్డి, స్నేహితులు, బంధుమిత్రులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై సామాన్య ప్రజా సమస్యలపై స్పందించే వ్యక్తి, నిరుపేదలకు చేయుత నందించే ఈ లాంటి వారు రాజకీయంగా ఎదగాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.జన్మదినోత్సవం సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించారు. స్థానికంగా వివేకానంద వృద్ధాశ్రమం లో అన్నదానం, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించి జన్మదినోత్సవాన్ని స్ఫూర్తిదాయకంగా జరుపుకున్నారు.ఈ వేడుకలో నేతలు, స్థానిక ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కనక మామిడి నరేందర్ గౌడ్ అందరి ప్రేమాభిమానాలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.




## దేవరకొండలో ఆది కర్మయోగి అభియాన్‌పై సమీక్ష

**గిరిజనులకు వరం ఆది కర్మయోగి అభియాన్**



దేవరకొండ సెప్టెంబర్ 25 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలో ఆదికర్మ యోగి అభియన్ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా డిటిడిఓ చత్రు నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను గిరిజనుల కోసం అమలు చేస్తున్నాయి అని అవి వారికి సరిగ్గా అందడం లేదనే కారణంతో అందరికీ ప్రభుత్వ పథకాలు అనే లక్ష్యంతో ఆది కర్మయోగి అభియాన్ ను డిజైన్ చేశారు అని వారు తెలిపారు.గిరిజన కుటుంబాలు వారి ఆచారాలు, జీవనశైలి, పద్ధతులు చాలా పురాతనంగా ఉంటాయి అని అడవిని వదిలి బయటకు రావడానికి వారు ఇష్టపడరు అని ఉన్న ఊరిలోనే ప్రభుత్వ పథకాలను వినియోగించుకుని ఆర్థికంగా లబ్ధిపొందేలా ఈ కార్యక్రమం ద్వారా గిరిజనులను చైతన్యపరుస్తారనీ అని ఆయన అన్నారు.గ్రామంలోని గిరిజన యువకులు, మహిళలతో గ్రామంలో, పొలాల గట్ల వెంట గ్రామసభలు నిర్వహిస్తారు. గిరిజన సంక్షేమం, విద్య, వైద్యం, వ్యవసాయం, లైవ్లీఉడ్, ఫారెస్ట్, మంచినీరు, మేకల పెంపకం, మునగ చెట్ల సాగు, అంగన్ వాడీ, పాఠశాల భవనాలు, జీవితబీమా, ఆది సురక్ష భీమా వంటి పథకాలు గిరిజనులకు తెలియజేసి, అక్కడికక్కడే వారి నుంచి దరఖాస్తు రాయించుకుని అమలు చేసేలా చర్యలు తీసుకుంటారు అని వారు తెలిపారు. ఐదు సంవత్సరాలు మాస్టర్ ప్లాన్ ప్రకారం గిరిజన అభివృద్ధికి ఈ పథకం దోహదపడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎంపీడీవో డానియల్ మండల విద్యాధికారి మాతృనాయక్ మెడికల్ ఆఫీసర్ తప్సమ్ అంగన్వాడి సూపర్వైజర్ విజయలక్ష్మి ఏపిఎం విజయలక్ష్మి ఫారెస్ట్ ఆఫీసర్ దసరా బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాల వార్డెన్ శేఖర్ రెడ్డి ఆయా గ్రామాల మాస్టర్ ట్రైనీలు తదితరులు పాల్గొన్నారు.



## పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జి జయంతి వేడుకలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 25 : భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ అధ్యక్షులు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జి జయంతి చౌటుప్పల మున్సిపల్ కేంద్రంలోని లక్కారం శివాలయం సమీపంలో 56,57 బూతులలో మొక్కలు నాటి పండిట్ దీన్ దయాల్ జి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ భారతీయ జనసంగ్ అధ్యక్షుడు సమగ్ర మానవతావాద సిద్ధాంత ప్రతిపాదకుడు హిందుత్వ పునర్జీవనం యొక్క ఆదర్శాలను వ్యాప్తి చేయడానికి ఉపాధ్యాయ జి 1940 లో జాతీయ విధులు అనే అర్థం వచ్చే రాష్ట్ర ధర్మ అనే మాసపత్రికను ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ శ్రీ.గంగిడి మనోహర్ రెడ్డి, జిల్లా కమిటీ మాజీ ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య, శాగ చంద్రశేఖర్ రెడ్డి,దీన్ దయాల్ ఉపాధ్యాయ జి జయంతి ఇన్చార్జి దూడల బిక్షం గౌడ్ సేవా పక్వాడ్ కన్వీనర్ ఆలె చిరంజీవి,కట్ట కృష్ణ,సీనియర్ నాయకులు, ముత్యాల భూపాల్ రెడ్డి,కంచర్ల గోవర్ధన్ రెడ్డి, కడవేరు పాండు,కడారి ఐలయ్య,గుండెబోయిన వేణు,అమృతం దశరథ,గుర్రం రవీందర్, వంగాల రమాకాంత్,కానుగు కొండల్, ఆకుల శ్రీనివాస్ రెడ్డి, అనంతరెడ్డి, బి.రాజశేఖర్,బూత్ అధ్యక్షులు కానుగు శేఖర్, నరేష్, కనకాచారి, ఇటికాల దామోదర్ రెడ్డి, కంచర్ల వెంకట్ రెడ్డి, జి వెంకట్ రెడ్డి,కానుగు కె.శంకర్, జి నరేష్, పి.నరేష్,సతీష్ యాదవ్,గణేష్,శివ చరణ్, పాలెం నగేష్,తదితరులు పాల్గొన్నారు..



## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

**::: చౌటుప్పల కమిషనర్ జి వెంకట్రాంరెడ్డి**

స్వచ్ఛతా హిసేవ 2025 కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ పురపాలక సంఘం లో సఫాయిమిత్ర సురక్ష శివర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పరిశుద్ధ కార్మికులకు అందరికీ దుస్తువులు,రెయిన్ కోట్ లు కమిషనర్ జి వెంకట్రాంరెడ్డి చేతుల మీదుగా అందచేయడం జరిగింది. తరంతరం మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు అందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్క కార్మికుడు కష్టపడి పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని, మున్సిపాలిటీకి మంచి పేరును ఆశిస్తున్నానని తెలియజేస్తూ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ అంజయ్య,సీనియర్ అసిస్టెంట్ రఘుపతి జూనియర్ అసిస్టెంట్ రవీందర్,వార్డ్ ఆఫీసర్లు సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, మెప్మా టిఎంసి కవిత, జవాన్ నరసింహ,అంజయ్య,పారిశుద్ధ్య విద్యుత్ వాటర్ సప్లైవిభాగం కార్మికులందరూ పాల్గొనడం జరిగింది..



## అలుగు పోస్తున్న జానకమ్మ చెరువు... సందర్శించిన ఎస్సై జగన్

**మహమ్మదాబాద్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్లబోతు సురేష్ యాదవ్**

సంస్థాన్ నారాయణపురం, వార్త మిర్రర్ : సంస్థాన్ నారాయణపురంలోని జానకమ్మ చెరువు మూడేళ్ల అనంతరం ఇటీవల కురిసిన వర్షాలు అలుగు పోస్తోంది. జానకమ్మ చెరువులోకి పూర్తిస్థాయిలో నీటిమట్టం చేరు నాలుగు పోస్తుండడం పట్ల స్థానిక రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు. జానకమ్మ చెరువును స్థానిక ఎస్సై జగన్ సందర్శించి, చెరువు పరిసరాలను సందర్శించే వారు తీసుకోవలసిన జాగ్రత్తలను సూచించారు. ఎవరు కూడా చెరువులోకి వెళ్ళరాదని ఆయన పేర్కొన్నారు. ఎస్సై జగన్ తో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, మహమ్మదాబాద్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లబోతు సురేష్ యాదవ్ తదితరులు జానకమ్మ చెరువును సందర్శించిన వారిలో ఉన్నారు.



## శ్రీ దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల సందర్బంగా అన్న ప్రసాదం కార్యక్రమం.

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 25 ( వార్త మిర్రర్): నారాయణపూర్ మండలంలోని సర్వేల్ గ్రామపంచాయతీ పరిధిలో శ్రీ దుర్గాదేవి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పండి శంకరయ్య–బుచ్చమ్మ పండి రాజు, గీత . విజయ్,మౌనిక దంపతులు వన దుర్గమ్మ కుష్మాండ దేవి అవతారం లో ఉన్న అమ్మవారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తొమ్మిది రోజులు పవిత్రంగా పూజించే దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో, పాడిపంటలతో ఆనందంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. అనునిత్యం పూజలు చేస్తూ అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని అందరం కలిసి ఆనందంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుందామని ఈ సందర్భంగా వారు అన్నారు కార్యక్రమంలో శ్రీ దుర్గా దేవి ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## ప్రభుత్వం నుండి డీలర్లకు ఇవ్వవలసిన కమిషన్ వెంటనే చెలించాలి



సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 25( వార్త మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ అందరికీ గత ఆరు నెలల గా ప్రభుత్వం నుండి డీలర్లకు ఇవ్వవలసిన కమిషన్ రాకనానా అవస్థలు పడుతున్నారు. రాష్ట్రంలోనే అతి పెద్ద పండుగ గా జరుపుకునే బతుకమ్మ దసరా పండుగలకు కొత్తబట్టలతో పండుగ జరుపుకోవడానికి డబ్బులతో కూడుకున్న పని కాబట్టి , గత ఆరు నెలల నుండి కమిషన్ రాకున్నా డీలర్లు అప్పుచేసి షాపు కిరాయి కరెంటు బిల్లు హమాలీ చార్జీలు డీలర్ చేతి కింద పనిచేసే అసిస్టెంట్ కు అప్పులు చేసి దుకాణం నడిపించే పరిస్థితి ఏర్పడ్డదిని యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎలుగల రాజయ్యడిమాండ్ చేశారు. ఈ నెల ఆఖరి లోపు తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర రేషన్ డీలర్లకు రావాల్సిన కమిషన్ ఇవ్వకపోతే అక్టోబర్ ఫస్ట్ నుండి నిరవధిక సమ్మె చేస్తామని ప్రభుత్వ యంత్రాంగానికి తెలియపరుస్తా ఉన్నాం దేశంలోనే తెలంగాణ రాష్ట్ర పౌరసరపాల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర రేషన్ డీలర్లు తెలంగాణలో ఉన్నటువంటి 90 శాతం మందికి ప్రతినెల సన్నబియ్యం ఇచ్చి వారి ఆకలి తీర్చడానికి రాష్ట్ర రేషన్ డీలర్లు ముందుండి పని చేస్తూ ఉన్నారు కానీ ఈరోజు బజార్లో పడి అప్పుల ఊబిలో మునిగిపోతున్నారు . దయచేసి ఇకనైనా ప్రభుత్వం ఆలోచించాలి. న్యాయంగా మేము పని చేసినదానికి మాకు వచ్చే కమిషన్ ఇవ్వమని అడగడం జరుగుతుంది. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి రాకముందు , తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్లకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి వస్తే రాష్ట్రంలో ఉన్న ప్రతి రేషన్ డీలర్ కు రు, 5000 ల రూపాయల గౌరవ వేతనం మరియు ఇప్పుడు ఇస్తున్నా , క్వింటాల్ కు రు 140 రూపాయలకు బదులుగా ప్రతి క్వింటాల్ కు 300 రూపాయల కమిషన్ ఇస్తామని చెప్పడం జరిగింది.ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు దాటిన ఇచ్చినా మాట నిలబెట్టుకోలేకపోతున్నారు. సరే ఏది ఏమైనా మేము పని చేసిన దానికి ,మాకు రావలసిన కూలీ మాత్రమే అడుగుతున్నాం తప్ప గొంతెమ్మ కోరికలు కాదుఇది ప్రభుత్వం ఆలోచించాలి

## సామాజిక ఉద్యమకారుడు, రచయిత, వ్యక్తిగతంగా నాకు ఎంతో ఆత్మీయుడు కొంపెల్లి వెంకట్ గౌడ్ మరణం ఎంతో బాధాకరం.

**మన ఆలోచన సాధన సమితి (మాస్) వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్‌రావు**



నాగోల్ వార్త మిర్రర్ ప్రతినిధి : సామాజిక ఉద్యమకారుడు రచయిత నా ఆత్మీయుడు కొంపల్లి వెంకట్ గౌడ్ మృతి బాధాకరమని అన్నారు కటకం నర్సింగ్ రావు గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన సర్దార్ సర్వాయి పాపన్న చరిత్రను పుస్తక రూపంలో తీసుకువచ్చి కోట్లాది మందికి పాపన్న గొప్పతనాన్ని తెలియజేసిన వెంకట్ కృషి మరువలేనిది అన్నారు. ఆచార్య జయశంకర్ గారి 'వొడవని ముచ్చట' ఆర్. విద్యాసాగర్ గారి నీళ్ల ముచ్చట తదితర పుస్తకాలు జనబహుల్యంలో వెంకట్ కు ఆదరణ తీసుకొచ్చాయని అన్నారు. వెంకట్ గౌడ్ మరణం సాహిత్య లోకానికి తీరని లోటు. వారి మరణం పట్ల సంతాపం ప్రకటిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను

**కటకం నర్సింగ్ రావు**
**వ్యవస్థాపక అధ్యక్షులు**
**మన ఆలోచన సాధన సమితి (మాస్)**



## జనసంఘ్ వ్యవస్థాపకులు పండిట్ దీన్ దయాల్ జయంతి వేడుకలు నిర్వహించిన బిజెపి నాయకులు

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 25( వార్త మిర్రర్): ఏకాత్మ మానవతావాద సిద్ధాంతకర్త,అంత్యోదయ స్ఫూర్తి ప్రదాత పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ సంస్థాన్ నారాయణపురం మండల శాఖ అధ్యక్షులు సుర్విరాజు గౌడ్ ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది,తదనంతరం నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాచీన శివాలయం ముందు మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బండమీది కిరణ్,జిల్లా నాయకులు నందగిరి జగత్ కుమార్,గొల్లూరి యాదగిరి సాగర్,సంగిశెట్టి లక్ష్మీనారాయణ,మండల ఉపాధ్యక్షులు ఎలిజాల శీను, సుర్వి వెంకటేష్ గౌడ్, కార్యదర్శిలు జక్కర్తి నరసింహ ముదిరాజ్,నర్రి లక్ష్మీనరసింహ, బీజేవైఎం మండల అధ్యక్షులు ఉష్కాగుల గిరిబాబు గౌడ్ల గిరిబాబు గౌడ్,గంజి సునీల్,అంతటి శ్రీనివాస్ గౌడ్,పందుల వెంకటేష్ గౌడ్,దోటి అనిల్ తదితరులు పాల్గొన్నారు




## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే నాయకుడిగా పేరొందిన శంకర్ నాయక్.

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 25( వార్త మిర్రర్): నారాయణపురం మండల కేంద్రంలోని కడప గండి తండాకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కరంటోత్ శంకర్ నాయక్ ప్రథమ వర్ధంతి సందర్భంగా తండాలో విగ్రహావిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నర్రి నరసింహ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి శంకర్ నాయక్ మొదటి నుండి ఎంతో విధేయతగా పనిచేసి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే నాయకుడు గా పేరు తెచ్చుకొని కడప గండి తండా గ్రామ పంచాయతీగా ఏర్పడిన తర్వాత నారాయణపురం మండలంలోనే ఏకగ్రీవంగా ఎన్నికైన మొదట సర్పంచిగా పేరు తెచ్చుకున్నాడు. శంకర్ నాయక్ లేని లోటు పార్టీకి తీర్చలేనిదని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో. జిల్లా నాయకుడు ఆందోజు శంకరాచారి మాజీ. ఎంపీటీసీలు జంగయ్య. పెంటయ్య . మాజీ సర్పంచ్లు కట్టెల బిక్షపతి. దేవీలల్. దోనూరి శేఖర్ రెడ్డి. యువజన నాయకుడు రాచకొండ గిరి . రాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1 ఫలితాల్లో స్టేట్ 169 ర్యాంకు సాధించిన రావిలాల చిరంజీవి సాగర్

### అభినందనలు తెలిపిన సగర సంఘం నాయకులు బంధుమిత్రులు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం పరిధిలోని కోతారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వావిలాల ఆశన్న - శకుంతల చిన్న కుమారుడు వావిలాల చిరంజీవి సాగర్ కు బుధవారం సాయంత్రం ప్రకటించిన గ్రూప్1 ఫలితాల్లో స్టేట్ 169 ర్యాంకు సాధించి ఐఈఎస్ (డీఎస్పీ క్యాడర్) అసిస్టెంట్ ఎక్స్చేంజ్ పోస్టును దక్కించుకున్నాడు. 1వ తరగతి నుంచి 4వ తరగతి వరకు కోటారెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల 5 నుండి 10 వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రఘుపతిపేట్, హైదరాబాద్ లో ఇంటర్ నారాయణ కాలేజ్, బీటెక్, ఎంటెక్, ఐఐటి, మద్రాస్ లో విద్యను అభ్యసించారు, 2013 లో మొదటి సారిగా ప్రభుత్వ ఉద్యోగం వచ్చింది, (ఏ ఈ ఈ) ఆర్ అండ్ బి నాగర్ కర్నూల్ లో పనిచేశారు ప్రస్తుతం (డి ఈ ఈ) గా మహబూబ్ నగర్ పనిచేస్తున్నారు, చిరంజీవి సాగర్ కు ఎక్సైజ్ డిపార్ట్మెంట్లో పెద్ద పోస్టులు రావడం పట్ల గ్రామ ప్రజలు మరియు సగర సంఘం హర్షం వ్యక్తం చేస్తున్నారు



## జానకమ్మ చెరువులో గంగమ్మకు పూజలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని జానకమ్మ చెరువు 4 సంవత్సరాల తర్వాత నిండి అలుగు పోస్తున్న సందర్భంగా ఆ ప్రాంత రైతుల కష్టాలు తీరుతాయన్న ఆనందంతో జానకమ్మ చెరువులో కొబ్బరికాయలు కొట్టి పూలతో పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ, డిసిసి కార్యదర్శి నోముల మాధవరెడ్డి, రైతు నాయకులు ఏపూరి సతీష్, రైతులు ప్రజలు పాల్గొని గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు

# శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి గిరిప్రదక్షిణలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్‌రావు

### తన్నీరు హరీష్ రావుకు స్వాగతం పలికిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి స్వాతి నక్షత్రం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వరద వైకుంఠ ద్వారం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి గిరి ప్రదర్శనలో పాల్గొన్న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు హరీష్ రావుకు స్వాగతం పలికిన బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి క్యామ మల్లేష్, భువనగిరి, ఆలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ జిల్లా నాయకులు, తన్నీరు హరీష్ రావును కలిసిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు







## గుడి కో జమ్మిచెట్టు కార్యక్రమంలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 : మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో రావిరాలజనాయగూడ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలొ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సొసైటీ ఆధ్వర్యంలో దసరా పండుగ సందర్భంగా గుడికో జమ్మిచెట్టు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై గుడి ఆవరణలో జమ్మి చెట్టు మొక్కను నాటిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ మాజీ ఎంపీ సంతోష్ ప్రారంభించిన గుడికో జమ్మి చెట్టు ఇది ఒక మంచి కార్యక్రమం అని, దసరా రోజు పూజ చేసి జమ్మి ఆకులు పెద్దలకు ఇచ్చి వారి ఆశీర్వాదం తీసుకోవడం మన ఆచారమని, ఈ సాంప్రదాయాన్ని మనం ముందు తరాలకు అందించడంలో భాగమే గుడికో జమ్మి చెట్టు నాటడం అన్నారు, ఈ కార్యక్రమం ప్రారంభించిన మాజీ ఎంపీ సంతోష్ కి కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు



## మహితాపూర్ కనకదుర్గ దేవికి 108 బోనాల సమర్పణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 25

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని మహితాపూర్ శ్రీగిరి పర్వతంపై కొలువుదీరిన కనకదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు అమ్మవారు కాత్యాయని దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు క్యాషనూరి మఠం జగదీశ్వర్ నిత్య కుంకుమార్చన, పంచామృతాలతో అభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులు గ్రామం నుండి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీగిరి పర్వతానికి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కనకదుర్గాదేవికి 108 బోనాలు సమర్పించారు. గ్రామస్తులందరికీ ఆయురారోగ్యాలు కలగాలని, కోరిన కోర్కెలు తీర్చేందుకు అమ్మవారికి బెల్లంతో చేసిన అరవన్నం పెరుగును నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గాదేవి ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాజనాల మధు కుమార్, ఉపాధ్యక్షులు వంగ మల్లయ్య, ప్రధానకార్యదర్శి శివనీతి అమరేందర్, కోశాధికారి నాగిరెడ్డి రఘుపతి, మాలధారణ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.






## స్ఫూర్తి మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు ఆకట్టుకున్న కళాశాల విద్యార్థినిల బతుకమ్మ ఆట పాటలు

### బతుకమ్మ ఉత్సవాలకు హాజరైన కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

రామంతపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి : రామంతపూర్ లోని స్ఫూర్తి మహిళ డిగ్రీ కళాశాలలో గురువారం బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ ఉత్సవాలకు హాజరైన కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, కళాశాలలో విద్యార్థినీలు అధ్యాపకులు ఈరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ సురేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ ఉత్సవాలకు ప్రసిద్ధి అని పేర్కొన్నారు కళాశాలలో ప్రతి సంవత్సరం బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. బతుకమ్మ ఉత్సవాలలో విద్యార్థులు ఆటలు ఆడి సందడి చేశారు తీన్మార్ డాన్స్ లతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయలక్ష్మి ఇతర అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు



## శ్రీ వేంకటేశ్వర విశ్వబ్రాహ్మణ మనుమయ సేవా సంఘం నూతన అధ్యక్షులు మానాల వెంకట్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 25 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లోని శ్రీ వెంకటేశ్వర విశ్వ బ్రాహ్మణ మనుమయ సేవా సంఘంలో నూతన అధ్యక్షులుగా మానాల వెంకటి ఎన్నికల్లో పోటీ చేసి11 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఈ కార్యక్రమంలో గాజోజి మురళి, గట్టుపల్లి నరేష్ కుమార్, పిప్పోజి మహేందర్ బాబు, గట్టిపెల్లి రమేష్ కుమార్, గట్టిపెల్లి మహేష్ కుమార్, సంకోజి అశోక్, ఏనుగుర్తి శంకర్, చింతల అజయ్ కుమార్, శ్రీగద్దె రాజు, మానాల శ్రీహరి, గొల్లపెల్లి వెంకటరమణ, కొమురోజు వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.



## మల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల బతుకమ్మ సంబరాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 25జగిత్యాల జిల్లా మల్లాపూర్ పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ముందస్తు బతుకమ్మ సంబరాలు కళాశాల ప్రిన్సిపాల్ బండి సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం రోజున ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు మరియు పిల్లలు పాల్గొని ఆటపాటలతో బతుకమ్మను పండుగను ఘనంగా నిర్వహించడం జరిగింది.



## ఘనంగా పండిత్ దీన్ దయాల్ జయంతి వేడుకలు

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : భారత్ మాతాకీ జై సేవా పక్షంలో భాగంగా గురువారం మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్త విలేజ్ లోని పార్టీ కార్యాలయంలో పండిత్ దీన్ దయాల్ గారి జయంతి జరపడం జరిగింది మొక్కలు నాటడం జరిగింది అదేవిధంగా గుర్నాథ్ చెరువు లో కూడా మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్ జిల్లా సెక్రెటరీ మాణిక్యరావు జిల్లా ఎస్టీ మోర్చా జనరల్ సెక్రెటరీ విజేందర్ సింగ్ సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ రాజేష్ గౌడ్ వినోద్ యాదవ్ డివిజన్ ఉపాధ్యక్షులు కొంచెం శివరాజ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జాజి రావు శ్రీను బీజేవైఎం అధ్యక్షులు ఆకుల మన్యం ఎస్సీ మోర్చా అధ్యక్షులు బసవ శివ ఓబీసీ మోర్చా డివిజన్ ప్రధాన కార్యదర్శి జాజిరావు రాము డివిజన్ సీనియర్ నాయకులు ప్రేమ్ జీ రాహుల్ ప్రకాష్ మహేష్ వెంకట్ రవీందర్ మరియు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు మొదలగునవారు పాల్గొన్నారు.



## బతుకమ్మ నిమజ్జనానికి ఏర్పాట్లు

మియాపూర్ వార్త మిర్రర్ : మియాపూర్ డివిజన్ లోని ముక్తా మహబూబ్ పేట్ గ్రామ వాసులకు బతుకమ్మ లు నిమజ్జనం చేయడానికి వీలు లేకుండా ఇరిగేషన్ అధికారులు చెరువును తవ్వేయడం తో గ్రామస్థులు చందానగర్ సర్కిల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన డిప్యూటీ కమిషనర్ శశిరేఖ ఇంజనీరింగ్ విభాగం అధికారులను ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు గురువారం చెరువును సందర్శించి గ్రామస్తులతో చర్చించారు. చెరువు కట్టపై నుండి నిమజ్జనం చేయడానికి, మహిళలు ఇబ్బందులు పడకుండా తగిన ఏర్పాట్లు చేస్తామని ఏ ఈ సంతోష్ తెలిపారు .ఈ కార్యక్రమంలో నాగులు గౌడ్, ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, మాణిక్ రావు, గుండె గణేష్ ముదిరాజ్, జే. శ్రీను, వినోద్, విజేందర్ పి.బసవ శివ తదితరులు పాల్గొన్నారు.

# పంచ పరివర్తన ద్వారానే హిందూ సమాజ పరివర్తన సాధ్యం

## వ్యక్తి నిర్మాణం, హిందూ ధర్మపరిరక్షణే ఆర్.ఎస్.ఎస్ ధ్యేయం

### జిల్లా కార్యవాహ్ గోల్కొండ నాగరాజు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 25రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ రామాజీపేట్ శాఖ ఆధ్వర్యంలో శతజయంతి సందర్భంగా గురువారం గ్రామంలో గల రెడ్డీస్ పంక్షన్ హాల్ ఘనంగా విజయదశమి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి అయిలేని ఎర్రరెడ్డి మాట్లాడుతూ హిందువులందరు ఐక్యంగా ఉండి పార్టీలకు అతీతంగా సనాతన ధర్మ పరిరక్షణకు పాటుపడాలనీ, ఆర్.ఎస్.ఎస్ లేకుంటే ప్రస్తుతం మనము మన దేశమే లేదని, సంఘం దేశంలో ఎన్నో సేవా కార్య క్రమాలు చేస్తోందని అన్నారు. ప్రధాన వక్తగా పాల్గొన్న ఆర్.ఎస్.ఎస్ జిల్లా కార్యవాహ్ గోల్కొండ నాగరాజు మాట్లాడుతూ సంఘం నిత్య శాఖల ద్వారా జాతీయ భావాలు కలిగిన దేశభక్తులను తయారు చేస్తుందని, అటువంటి మహెూన్నత జాతీయవాద వ్యక్తుల ద్వారా, దేశభక్తి కలిగిన పరిపాలకుల ద్వారా దేశం అతిపెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా నిర్మితమౌతుందనీ, విశ్వగురు స్థానం వైపు అడుగులు వేస్తుందని, దేశ పరమవైభవ స్థితి సాధనే ధ్యేయమని అన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో కార్యకర్తలు ఐసోలేషన్ సెంటర్లు ఏర్పాటు చేసి ఆహారం, మందులు పంపిణీ చేసి వేలాది ప్రాణాలను కాపాడారని గుర్తుచేశారు. వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంఘం పలు రకాల విభాగాలతో సేవా భావంతో ప్రజలలో దాతృత్వాన్ని పెంపొందిస్తోందని అన్నారు. దేశంలో సమాజ పరివర్తన అనేది వ్యక్తి పరివర్తన ద్వారానే సాధ్యమని, ఆ పరివర్తనకు "పంచ పరివర్తన' కీలకమని అన్నారు. స్వదేశీ, పర్యావరణ రక్షణ, కుటుంబ వ్యవస్థ బలోపేతం, సామాజిక సామరసత, పౌర విధుల ఆచరణ ఈ ఐదు అంశాలు సమాజ మార్పుకు పునాది రాళ్లు అవుతాయని చెప్పారు. అసురుల మీద దైవ శక్తి విజయం సాధించిన సందర్భమే విజయదశమి అని, చరిత్రలో ఎప్పుడైతే అధర్మం విస్తరిస్తుందో అప్పుడు మహానుభావులు అవతరిస్తారని, అదే క్రమంలో 1925 లో డాక్టర్ హెడ్గేవార్ ఆర్.ఎస్.ఎస్ స్థాపన చేసి దేశంలో



ధర్మ ప్రతిష్టాపనకు నాంది పలికారని వివరించారు. అలాగే ఆర్.ఎస్.ఎస్ స్వయం సేవకులు సమా జాన్ని సంఘటితం చేసి 500 వందల ఏళ్ల పోరాటం తర్వాత అయోధ్యలో భవ్యమైన శ్రీరామ మందిరం నిర్మాణాన్ని సాధ్యంచేశారని, తిరుమల తిరుపతి పరిరక్షణ సమితి ద్వారా మత మార్పిడి ప్రయత్నాలను అడ్డుకున్నారని, కాశ్మీర్లో 370వ ఆర్టికల్ రద్దుకు దోహదం చేశారని ఆయన గుర్తు చేశారు. సేవా, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో ఆర్.ఎస్.ఎస్ ప్రపంచంలోనే అతి పెద్ద స్వచ్ఛంద సంస్థ (ఎన్జీవో)గా నిలిచిందని చెప్పారు. మన పిల్లలకు చిన్నతనం నుండే మనం సాంస్కృతి సాంప్రదాయాలు నేర్పుతూ ఆచరింపజేయించాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామి యాదవ్, ఖండ సంపర్క్ ప్రముఖ్ పందిరి లక్ష్మీ నర్సయ్య, మాజీ సర్పంచ్ వాసరి రవి యాదవ్, మాజీ ఎంపిటిసి ఆకుల మహేష్, గంగారెడ్డి, ఖండ సహవ్యవస్థా ప్రముఖ్ అంబల్ల శివ, బోయిని నరేందర్, వట్టిమల్ల శ్రీనివాస్, కట్ట రాము, ఆర్మూరి నరేందర్, ఎనుగంటి నాగరాజు, కంటె భూమేష్, శ్రీనివాస్, మల్లారెడ్డి, రాజరెడ్డి, స్వామి రెడ్డి, రవిందర్ రెడ్డి, సత్యం రెడ్డి, భూమరెడ్డి గడ్డం అజయ్, రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామం లో దసరాఉత్సవాలు





మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ లో నీ శిల్పారామంలో నవరాత్రి, బతుకమ్మ మరియు దసరా సెలెబ్రేషన్స్ అండ్ సారీస్ అఫ్ ఇండియా మేళ ను నిర్వహిస్తున్నారు. డెవలప్మెంట్ అఫ్ కమీషనర్ హ్యాండ్లూమ్స్, గవర్నమెంట్ అఫ్ ఇండియా మరియువీవెర్స్ సర్వీస్ సెంటర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యం లో దాదాపుగా వంద చేనేత స్టాల్స్ ఏర్పాటు చేశారు . బనారస్, చెందేరి, కోట, గుజరాతీ, ఉప్పాడ, బనారస్, కాశ్మీరీ, మొదలైన చీరలు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా గురువారం "నవదుర్గామృతం" భరతనాట్య నృత్య ప్రదర్శన గురువు శ్రీమతి గౌతమీ రవిచంద్ర శిష్య బృందం ఎంతగానో అలరించింది. నవదుర్గలుగా గాయత్రీ, నవ్య, మౌనిక, జోషనికా, నిఖిల , శ్రీనిధి,సుభిక్ష, మీనాక్షి, జెస్సిదేవి లు నర్తకీమణులుగా సానియా, ఇందిరా, వసంత, దీక్ష, రష్మిక, వర్ష , జయశ్రీ, షణ్ముఖి, తన్వి, విహ, కౌశిక, ప్రవల్లిక, కాత్యాయని, దేవాంశ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# స్థానికులకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని పోరాడితె అక్రమ కేసులా?

### మల్లాపూర్ లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి: శ్రీరాములు అందెల

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 : మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ మరియు తుక్కుగూడ మున్సిపాలిటీ లో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నూతనంగా నిర్మించినటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మహేశ్వరం నియోజకవర్గం ప్రజలకు ఇవ్వకుండా పాతబస్తీకి చెందిన ఒక వర్గం వారిని తీసుకువచ్చి వారికి ఇండ్లను కేటాయించడంపై రెండు సంవత్సరాల కిందట భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానికులకే ఇండ్లను కేటాయించాలని లిమహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు స్థానిక ప్రజలతో కలిసి నాడు పోరాటం చేసినందుకు శ్రీరాములు తో పాటు బిజెపి నాయకులపై అక్రమ కేసులు పెట్టడం జరిగింది. అందులో భాగంగా గురువారం మహేశ్వరం మండల కేంద్రంలోని జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టుకు పేషీ కోసమై లిజిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు బిజెపి నాయకులతో కలిసి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడినందుకు అక్రమ కేసుల వల్ల నేటికీ కోర్టులు చుట్టూ తిరుగుతున్నామని...భారతీయ జనతా పార్టీ నాయకులకు కేసులు కొత్త కావు అని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉంటామని...ఆ పోరాట కారణంగానే



ఇటీవల స్థానికులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని కోర్టు తీర్పు ఇవ్వడం సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. పెండింగ్ లో ఉన్నటువంటి బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మల్లాపూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలని మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి హయాంలో శంకుస్థాపన చేశారని నేటికీ ఆ పనులు పూర్తి కాలేదని తెలియజేశారు. సీనియర్ అడ్వకేట్ అశోక్ , బిజెపి నాయకులు మాధవ్, యాదయ్య గౌడ్, మండల్ ఈశ్వర్, మాజీ బీజేవైఎం అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్, మాదారం రమేష్ గౌడ్, రామకృష్ణ, యాదయ్య, మంత్రి కరుణాకర్, ప్రభాకర్ రెడ్డి, ముయ్యడా శివకుమార్ పేషీకి హాజరు కావడం జరిగింది.

## టిజిపిఎస్సి గ్రూప్ ఒన్ నియామకాలు

## జూనియర్ అసిస్టెంట్ నుండి ఎంపీడీఓగా శివశంకర్రెడ్డి



మిర్యాలగూడ, సెప్టెంబర్ 25:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న కత్తి శివశంకర్ రెడ్డి ఎంపిడిఓ అయ్యారు.టిజిపిఎస్సి గ్రూప్-ఒన్ నియామక తుది జాబితాను బుధవారం అర్ధరాత్రి విడుదల చేశారు. సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి చేసుకున్న వారిలో 563 మందికి ర్యాంకుల ప్రకారం పోస్టులు కేటాయించి, అభ్యర్థులకు టీజీపీఎస్సీ అధికారులు సమాచారం అందించారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ తహసిల్దార్ కార్యాలయంలో 28 డిసెంబర్ 2024 జూనియర్ అసిస్టెంట్ గా చేరి విధులు నిర్వహిస్తున్న శివశంకర్రెడ్డి గ్రూప్ ఒన్ పరీక్ష ఫలితాల అనంతరం ఎంపీడీఓగానియామక ఉత్తర్వు పొందారు. మిర్యాలగూడ తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా బాధ్యతలు నిర్వహిస్తూ గ్రూప్ -1 పరీక్షలకు పట్టుదలతో శ్రమించి అనుకున్న లక్ష్యం గ్రూప్ ఒన్ లో ఉద్యోగం సాధించి సత్తా చాటాడు. శివశంకర్ రెడ్డి ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు హాలియాలో ఇంటర్ హైదరాబాదు నారాయణలో అభ్యసించినట్లు తెలిపారు. హైదరాబాద్ ఎంజిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేశారు. పెద్దవూర మండలం బట్టుగూడ గ్రామానికి చెందిన తల్లిదండ్రులు కత్తి పద్మ, రామచంద్రారెడ్డి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తన కుమారుడు గ్రూప్ ఒన్ ఉద్యోగం సాధించడం పట్ల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. తమ కుమారుడు శివ శంకర్ రెడ్డి ప్రతిరోజు ఎన్నో గంటలు కష్టపడి చదవడం వల్ల ఫలితం దక్కిందన్నారు.

## ఆర్డిఓగా గిరిజన బిడ్డ అశోక్నాయక్



మిర్యాలగూడ, సెప్టెంబర్ 25:-( వార్త మిర్రర్) నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల పార్తూనాయక్ తండ గ్రామ పంచాయతీ పరిధిలోనీ దుబ్బతండాకు చెందిన తేజావత్ అశోక్ నాయక్ గ్రూప్ ఒన్ ఫలితాల్లో ఆర్డిఓగా నియామకమయ్యారు. గిరిజన తండాకు చెందిన అశోక్ నాయక్ తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు. అశోక్ నాయక్ 1నుండి 7వ తరగతి వరకు దామరచర్ల నేతాజీ హైస్కూల్లో చదవగా 8నుండి 10వరకు మిర్యాలగూడ మండలం అవంతిపురం గిరిజన గురుకుల పాఠశాలలో చదివారు. పాలిటెక్నిక్ కోర్సు కోదాడ సనా కళాశాలలో పూర్తి చేయగా బిటెక్ ను ధృవ కళాశాల హైదరాబాద్ లో పూర్తి చేశారు. అనంతరం సివిల్స్ లక్ష్యంగా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ లో ఏర్పాటు చేసిన కోచింగ్ లో శిక్షణ పొంది ఇటీవల విడుదల చేసిన గ్రూప్ ఒన్ లో ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అశోక్ నాయక్ మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రభుత్వ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. నిన్న జరిగిన న గ్రూప్ ఒన్ నియామకాల్లో మిర్యాలగూడ ప్రాంతానికి చెందిన అశోక్ నాయక్ ఆర్డిఓగా నియామకం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు స్థానిక తెలంగాణ అమర వీరుల స్థూపం వద్ద ఎంఇఓ ఎ. జైత్ రాం, స్పెషల్ ఎజిపి మట్టపల్లి శ్రీధర్ గౌడ్, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, మాజీ సర్పంచ్ కె. సీతారాం, మాతృనాయక్, ఎ.శశిధర్, దశరథ్, నానీ, రవీంద్ర లు సన్మానించారు. అట్టడుగు, బడుగు, పేద వర్గాలకు చెందిన అశోక్ నాయక్ ఉన్నత అధికారిగా ఎంపిక కావడం గొప్ప విషయమన్నారు.

## జిల్లా కలెక్టర్ ని కలిసిన

## ఎస్సీ.ఎస్టీ మానిటరింగ్, విజిలెన్స్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు



కల్వకుర్తి సెప్టెంబర్ 25 వార్త మిర్రర్ ప్రతినిధి:-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎస్సీ.ఎస్టీ మానిటరింగ్, విజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు మర్యాద పూర్వకంగా కలిసారు. జిల్లా లోని దళిత, గిరిజనుల యెక్క పలు అంశాలపై చర్చించారు. పలు సమస్యలపై కలెక్టర్ కి విన్నవించగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని జిల్లెల్ల రాములు తెలిపారు.

## బతుకమ్మ సంబురాలలో

## బతుకమ్మ ఆడిన హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్



ఎల్బీనగర్, 25 సెప్టెంబర్ : హస్తినాపురండివిజన్ కార్యాలయంలో జరిగిన బతుకమ్మ సంబరాల్లో స్థానిక కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ భానోత్ సుజాత నాయక్ పాల్గొన్నారు.డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని ముగ్గురు డిప్యూటీ కమిషనర్లు వివిధ డివిజన్ల కార్పొరేటర్లు బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ పాల్గొని బతుకమ్మ ఆట పాట ఆడారు.

## ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు...



మాదాపూర్ వార్త మిర్రర్ :పండిట్ దీన్ దయాల్ ఆలోచనలు, ఆయన చేసిన సేవలు మనందరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన మార్గంలో సమాజం ముందుకు సాగాలనీ సేవా పక్షం కన్వీనర్, జిల్లా ఉపాధ్యక్షుడు గంగల రాధాక్రిష్ణ యాదవ్ అన్నారు. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా. మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాతృశ్రీ నగర్ లో "ఏక్ పెడ్ మాకే నామ్" కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి రాధాక్రిష్ణ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటడం మన కర్తవ్యంగా భావించాలనీ కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన డివిజన్ సెక్రటరీ శ్రీగిరి సత్యనారాయణ, డివిజన్ ప్రెసిడెంట్ గోలి వేణుగోపాల్ రెడ్డి, సేవా పక్షం కన్వీనర్ మహేంద్ర యాదవ్, డివిజన్ సెక్రటరీ రాగిణి కిరణ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్న శ్రీశైలం కురుమ, జిల్లా ఐ.టీ కో-కన్వీనర్ నాయిని ప్రవీణ్ కుమార్ రెడ్డి, డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు గురు యాదవ్, మురళి, ముకేశ్, స్థానిక వాస్తవ్యులు పెండ్యాల రంజిత్ కుమార్, మహేష్ రవ్వ, అల్లాడి ప్రవీణ్, గోంగూలూరి ప్రవీణ్ రెడ్డి, కిరణ్ అంచురి, నరేంద్ర, మధుకర్ రెడ్డి మరియు సహకరించిన అన్ని నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తు న్నట్లూ తెలిపారు.



## బోయపల్లి శ్రీకాంత్ గౌడ్ మౌనిక ఎంగేజ్మెంట్ వేడుకల్లో పాల్గొన్న మిత్ర బృందం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : పుల్లెంల గ్రామానికి చెందిన బోయపల్లి శంకరయ్య గౌడ్- పార్వతమ్మ దంపతుల కుమారుడు బోయపల్లి శ్రీకాంత్ గౌడ్ - మౌనిక ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మిత్రబృందం వడ్డగోని చంద్రశేఖర్ గౌడ్,బోయపల్లి వెంకట్ గౌడ్, చెరుకు శివ గౌడ్,గంట సాయి సాగర్,పోలె మహేష్,ఇరిగి శివ,బోయపల్లి లక్ష్మణ్ గౌడ్,చొప్పరి రవి యాదవ్,ఇరిగి నాగరాజు ,చెరుకు మహేష్, పాలకూరి నాగరాజు గౌడ్,బొడ్డుపల్లి నగేష్ ,బొడ్డుపల్లి సాయికుమార్,బద్ధుల సైదులు యాదవ్ ,కాటగోని శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆడపడుచులందరికి బతుకమ్మ పర్వదిన శుభాకాంక్షలు తెలియచేసిన పీ.ఏ.సీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : భాగ్యనగర పట్టణ మహిళ సమాఖ్య చందానగర్ సర్కిల్ - 21 ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో భాగంగా చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారం చెరువు ప్రాంగణంలో జరిగిన సద్దుల బతుకమ్మ పర్వదిన వేడుకలలో డీసీ శ్రీమతి శశిరేఖ , కార్పొరేటర్ శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి , ప్రాజెక్టు ఆఫీసర్ విజయలక్ష్మి ల తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గౌరవ పీ ఏ సీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పీ ఏ సీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూతెలంగాణఆచార ,సంస్కృతి,సంప్రదాయాలకు,ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ పర్వదినం అని ,అతి పవిత్రమైన పండుగ బతుకమ్మ అని, ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో జరుపుకునే ఈ గొప్ప పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులందరికి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆడపడుచులందరికి సద్దుల బతుకమ్మ పర్వదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని పీ ఏ సీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఓ వెంకటేష్, నరేందర్ బల్లా, నాయకులు,కార్యకర్తలు, మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జన్మదిన వేడుకలు

### ప్రతి ఒక కార్యకర్తకు పండిత్ ఆదర్శం.. జిల్లా కౌన్సిల్ సభ్యులు లక్ష్మారెడ్డి

కల్వకుర్తి ఊర్కొండ సెప్టెంబర్ 25 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండల లో బీజేపీ అధ్యక్షులు రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ వ్యవస్థాపకుడు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జన్మదిన వేడుకలు గురువారం బిజెపి కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కౌన్సిల్ సభ్యులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... దీన్ దయాల్ సాదాసీదా జీవితాన్ని అనుభవించారని ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. అలాంటి మహా నేత ను ఆదర్శంగా తీసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆయన జీవిత చరిత్రను తెలియజేస్తూ అంత్యోదయ సిద్ధాంతాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు లక్ష్మారెడ్డి,మాజీ అధ్యక్షులు ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి పరశురాం, మండల ఉపాధ్యక్షులు వెంకటేష్,శ్రీను,సందీప్ కుమార్, బండి మల్లేష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకట రెడ్డి,దళిత మోర్చా అధ్యక్షులు రాములు, సీనియర్ నాయకులు ధర్మేందర్ రెడ్డి,గోపి, తదితరులు పాల్గొన్నారు.




## ఆకు కూరలు, పండ్లతో ఆరోగ్యం సూపర్వైజర్ నాగమణి

మిర్యాలగూడ , సెప్టెంబర్ 25:- (వార్త మిర్రర్) ఐసీడీఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో పోషణ మాసంలో భాగంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత ఆధ్వర్యంలో ఇస్లాంపురం సెక్టార్ పరిధిలోని విద్యానగర్.1 సుభాష్ నగర్ 2హౌసింగ్ బోర్డ్ 3- 2అంగన్వాడీ కేంద్రంలో షెడ్యూల్ లో భాగంగా ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకునేలా అవగాహన ఆరోగ్యకర ఆహారపు అలవాట్లపై అవగాహన సమావేశంప్రకృతి సిద్ధంగా దొరికే ఆకుకూరలు కూరగాయలు పండ్లు తీసుకోవడం వలన ఆరోగ్యకరంగా ఉంటామన్నారు. ప్రతి ఇంట్లో పెరటి తోటను పెంచుకోవాలని సేంద్రీయ ఎరువులతో కూడిన పంటలు పండించుకొని ఆహారం తీసుకోవడం వలన ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఆహారం తీసుకునే ముందు తీసుకున్న తర్వాత ఎలాంటి పద్ధతులను పాటించాలనే విషయంపై అవగాహన కల్పించారు.చిరుదాన్యాలను ప్రదర్శించి లబ్ధిదారులకు పోషకాహార ప్రాముఖ్యత గురించి వివరించారు. అంగన్వాడీ కేంద్రం లబ్ధిదారులు, తల్లిదండ్రులు, సంరక్షకులతో పోషకాహార ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలోసెక్టార్ సూపర్వైజర్ కె.నాగమణి, అంగన్వాడీ టీచర్స్ నర్మద ఎ.చిన్నమ్మ టి. లత, హెల్పర్ చంద్రకళ,విజయ, లక్ష్మి, బి.మంగమ్మ ఆశ వర్కర్లు, కిషోర బాలికలు లబ్ధిదారులు పెద్దలు పాల్గొన్నారు.

## తొలి ప్రయత్నంలో, 21 సంవత్సరాలు లోపే గ్రూప్-1ఎటిఓ ఉద్యోగం సాధించిన జువేరియా



మిర్యాలగూడ సెప్టెంబర్ 25:-(వార్త మిర్రర్) తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ ఒన్ అర్హత పరీక్షలో మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డకు చెందిన జూవేరియా 21 సంవత్సరాలలోనే తొలి ప్రయత్నంతో గ్రూప్ 1 ర్యాంక్ సాధించి అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్(ఏటీఓ)గా నియామాక ఉత్తర్వు పొందారు. ఇన్నాళ్లు కోర్టుల్లో ఉన్న గ్రూప్ సమస్య సమసిపోవడంతో నియామకాలు జరిగాయి. జువేరియా గ్రూప్-1 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో మల్టీ జోన్ పరిధిలో- 2 పరిధిలో 162వ ర్యాంకు, మైనార్టీ విభాగంలో 7వ ర్యాంకు సాధించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే మహమ్మద్ మౌజంఅలీ, అమీనాబీ రెండో కూతురు జువేరియా మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డ కైరేలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఎల్కేజీ నుంచి ఏడో తరగతి వరకు అభ్యసించారు. 8 తరగతి నుంచి 10 తరగతి వరకు ఆదిత్య హై స్కూల్లో చదివి 10/10 జీపీఏ సాధించారు. కెఎల్ఎన్ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపిసి లో 989 మార్కులు సాధించి కేంద్ర ప్రభుత్వం నుండి మూడు సంవత్సరాలకు 3 లక్ష రూపాయల మెరిట్ స్కాలర్ షిప్ జువేరియా డిగ్రీ విద్యానభ్యసించారు. హైదరాబాద్ కోఠీ మహిళా డిగ్రీ కళాశాలలో బీఎస్సీ మ్యాథ్స్ లో గోల్డ్ మెడల్ సాధించి యుజిసి చైర్మన్ జగదీష్ కుమార్ చే మెడల్ పొందారు. 2023 సంవత్సరంలో డిగ్రీ పూర్తి కాగానే గ్రూప్ 1 పరీక్ష రాసి ఎలాంటి కోచింగ్ సెంటర్లకు వెళ్లకుండా స్వతహాగా ఇంటి వద్దనే ప్రిపేర్ అయ్యారు. తుది ఫలితాలలో అసిస్టెంట్ ట్రెజరీ అధికారిగా ఉద్యోగం సాధించారు.



## శ్రీదుర్గ దేవి శరన్నవరాత్రులలో 4 వ రోజు శ్రీశ్రీ కాత్యాయని దేవి అమ్మవారికి పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ యువనేత పోలే లోకేష్ - సునీత దంపతులు

నల్లగొండ వార్త మిర్రర్ ప్రతినిధి : నల్లగొండ జిల్లా చండూరు మండలం పుల్లెంల గ్రామంలో నెలకొల్పిన శ్రీ శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. శ్రీశ్రీ దుర్గ మాత శరన్నవ రాత్రులు భాగంగా నాలుగవ రోజు కొలువుదిరిన శ్రీశ్రీ కాత్యాయని దేవి అమ్మవారికి బిఆర్ఎస్ యువజన నాయకుడు పోలే లోకేష్- సునీత దంపతులు కుటుంబ సమేతంగా అమ్మవారికి పూజలు నిర్వహించారు. పోలే లోకేష్ మాట్లాడుతూ గ్రామాలలో పాడిపంట పశువు, శిశువు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని గ్రామంలో వరి, పత్తి ఇతర పంటలు ఎక్కువ దిగుబడి రావాలని, పంటలు పండించే రైతులు ఆనందంతో తులతూగాలన్నారు ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు




## చలో సెక్రటేరియట్‌కు వెళ్లకుండా అంగన్వాడి టీచర్స్ నాయకుల హౌస్ అరెస్ట్

మిర్యాలగూడ, ఆగస్టు 25:-( వార్త మిర్రర్)రాష్ట్రంలో దీర్ఘ కాలికంగా అపరిష్కృతంగా ఉన్న అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ సమస్యల పరిష్కారానికి అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో చలో సెకటేరియట్ కార్యక్రమానికి వెళ్లకుండా యూనియన్ సభ్యులైన అంగన్వాడీ టీచర్లను గురువారం అడ్డుకుని హౌజ్ అరెస్టు చేశారు. సీఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొందు పార్వతి, జిల్లా కమిటీ సభ్యులు ఇంద్రపల్లి సైదమ్మలను ఒన్ టౌన్, రూరల్ పోలీసులు వారి ఇళ్ల వద్దనే అడ్డుకున్నారు, ఇంటి నుండి బయటకు వెళ్లకుండా అదుపులో ఉంచారు. ఈ సందర్బంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గౌతం రెడ్డి, పార్వతి మాట్లాడుతూ తమ న్యాయమైన కోర్కెల సాధనకు శాంతియుత ఆందోళన కార్యక్రమాలు చేపడుతుండగా రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా అరెస్టులు చేసి అడ్డుకోవడం తగదని అన్నారు. అంగన్వాడీల ప్రీ ప్రైమరీ స్కూల్ ఎడ్యుకేషన్, పిఎం శ్రీ విద్య అంగన్వాడీల్లో నిర్వహించాలని, విద్యాబోధన బాధ్యత టీచర్స్, హెల్పర్స్ కు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. విద్యా వాలంటీర్లకు ఇచ్చే వేతనాన్ని అదనంగా టీచర్స్, హెల్పర్లకే ఇవ్వాలని కోరారు. ఆరు సంవత్సరాల లోపుపిల్లలకు ప్రైవేట్ స్కూల్స్ లో ప్రవేశం కల్పించకుండా చర్యలు తీసుకోవాలని, ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ అనుమతి ఇవ్వవద్దన్నారు. టీచర్స్, హెల్పర్స్ ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆయన కోరారు. ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే కేంద్రం కుట్రలను అడ్డుకునేందుకు ఆందోళనలు చేస్తున్నామన్నారు. అంగన్వాడీ టీచర్స్ ఆయాల సమస్యల సాధనకు దశలవారిగా పోరాటం చేస్తున్నామన్నారు.

## ఖరీఫ్ సీజన్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు వినతి పత్రం




మిర్యాలగూడ, సెప్టెంబర్ 25:-( వార్త మిర్రర్) అఖిల భారత రైతు సమాఖ్య(ఎఐకేఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వ్యవసాయ ఖరీఫ్ సీజన్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ కు ఎఐకేఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ వ్యవసాయ ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయకపోవడం వలన ఎరువులు రుణాలు అందక ఇబ్బంది పడుతున్నారన్నారు. విదేశీప్రత్తిపై 11శాతం పన్నులను ఎత్తివేయడంతో దేశ రైతులు పండించిన ప్రత్తికి డిమాండ్ తగ్గించి అతి తక్కువ ధరలకు కొనుగోలు చేసే ప్రమాదం ఉందన్నారు. మద్దతు ధరతో కొనుగోలు చేయాల్సిన సిసిఐ ఫార్మర్ రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్ అంటూ కొత్త కొత్త చిక్కులు తెచ్చి పెడుతున్నారని అన్నారు. రబీలో పండించిన వరి ధాన్యానికి ప్రభుత్వం ఇస్తానన్న 500 రూపాయల బోనస్ డబ్బులు రైతులకు ఇస్తానని నేటి వరకు కూడా మెజారిటీ రైతాంగానికి జమ కాలేదన్నారు. ప్రత్తికి మద్దతు ధర ప్రకారం కింటాలుకు 8,110 రూపాయలు తగ్గకుండా కొనుగోలు చేయాలన్నారు సిసిఐ కొనుగోళ్లకు తక్షణమే కేంద్రాలు ఏర్పాటు చేసి బేసరత్తుగా రైతుల వద్ద నుంచి ప్రత్తిని కొనుగోలు చేయాలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్ లేకపోయినా రైతులు తీసుకొచ్చిన ప్రత్తిని కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు కౌలు రైతులను గుర్తించి పంట రుణాలు సబ్సిడీలు పంట నష్టపరిహారం బీమా వర్తింపచేయాలన్నారు. కార్యక్రమంలో ఎఐకేఎఫ్ జిల్లా అధ్యక్షులు మోహన్నాయక్ ఎఐకెఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు గుడిగుండ్ల మారయ్య, ఎఐఎఫ్డిడబ్లు కేంద్ర కమిటీ సభ్యురాలు వస్కుల సైదమ్మ, పోతుగంటి కాశి, కిరణ్, గణేష్, మౌనిక, ఇమ్మానియేల్, గురయ్య, మచ్చ సైదులు పాల్గొన్నారు

## అధికారం కోల్పోవడంతో బిఆర్ఎస్ మాజీ లు మతిస్థిమితం కోల్పోయారు

### ఎమ్మెల్సీ శంకర్, ఎమ్మెల్యే బిఎల్ఆర్ సాడే తీన్ పిట్ మాజీ మంత్రి , మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు లపై ఘాటుగా విమర్శించిన స్కైల్యాబ్



మిర్యాలగూడ , సెప్టెంబర్ 25:- (వార్త మిర్రర్) అధికారం కోల్పోయాక బిఆర్ఎస్ నేతలు జగదీష్, భాస్కర్ రావులకు మతిస్థిమితం లేకుండా పోయిందని ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్ విమర్శించారు. గురువారం మిర్యాలగూడ పట్టణం రాజీవ్ భవన్ లో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ వారితోపాటు స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్, స్కైలాబ్ నాయక్లతో కలిసి శంకర్ నాయక్ మాట్లాడుతూ బెల్ట్ షాపు వద్ద జరిగిన ఘర్షణను యూరియా గొడవగా బిఆర్ఎస్ చిత్రీకరిస్తుందన్నారు.వాస్తవాలు తెలియకుండా కేటీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నాడని వారన్నారు.కేటీఆర్, టిఆర్ఎస్ శ్రేణులకు ఎర్రగడ్డలో ట్రీట్మెంట్ అవసరమన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడిన బీఆర్ఎస్ శ్రేణులకు జైల్లో ఇందిరమ్మ ఇల్లు ఏర్పాటు చేస్తామన్నారు. అసలు యూరియా కొరత ఎవరివల్ల ఏర్పడిందో తెలియదా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ గత పదేళ్లగా రాష్ట్రంలో రజాకారులను తలపించేలా పాలన చేసిందన్నారు. అన్నదమ్ములుగా ఉన్న గిరిజనుల మధ్య చిచ్చు పెట్టేందుకు బీఆర్ఎస్ కుట్ర చేస్తుందని ఆరోపించారు. బిఆర్ఎస్, బిజెపి నాయకులు జిల్లాలో చిల్లర రాజకీయాలకు తెర లేపుతున్నారన్నారు. జరిగిన ఘర్షణపై పోలీసులు చట్టబద్ధంగా వ్యవహరించారన్నారు. గ్రామాల్లో అన్నదమ్ముల్ల ఉన్న గిరిజనుల మధ్య చిచ్చు పెట్టి రాక్షసానందం పొందాలని భాస్కర్ రావు చూస్తే ఖబర్దార్ అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు స్కైలాబ్ నాయక్ హెచ్చరించారు.అభివృద్ధి ప్రదాత అభివృద్ధి ప్రదాత అని పదేళ్లలో మిర్యాలగూడ గిరిజనులకు చేసింది శూన్యమన్నారు.సాడే తీన్ పిట్ జగ్గు జగదీష్ రెడ్డి మంత్రిగా ఉన్న క్రమంలో సామాన్యుడికి సమయమిచ్చవా ఆహంకారంతో కొనసాగిన నీ పదేళ్ల ప్రస్థానంని సొంత లాభం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు.మిర్యాలగూడ నియోజవర్గంలో ఒకవైపు ప్రజలు కరోనా కష్టకాలంలో ఉంటే ఇదే భాస్కర్ రావు చెంచాలు ఆంధ్రకు మందు, గుట్కా అక్రమ దందా చేసింది నిజం కాదా అన్నారు.భాస్కర్ రావు మిర్యాలగూడకు వచ్చిన రోజు కట్టుబట్టలతో వచ్చినావ్ ఇవాళ కోట్లకు పడగలెత్తవ్వ్ అదంతా అవినీతి సొమ్ము కదా త్వరలో ని అవినీతి సొమ్మంతా కక్కిస్తాం బిడ్డ పద్ధతి మార్చుకో,ప్రజలకు మంచి చెయ్ వారి ఆశీర్వాదం పొందుగాని చిల్లర రాజకీయాలకు తెరలేపకు ఖబర్దార్ అన్నారు.మిర్యాలగూడ నుండి దామరచర్ల అద్దంకి హైవే ఇరువైపుల భూ దందా చేసి అక్రమ భూములు కబ్జా చేసింది ప్రజలకు తెలవదనుకోకు భాస్కర్ రావు ని లాంటి వంద భాస్కర్ రావులు, వెయ్యి జగదీష్ రెడ్డి లు వచ్చిన మిర్యాలగూడలోని ప్రస్థానం ముగిసినట్టే భాస్కర్ రావు పగటి కలలు కనవద్దన్నారు.వీర్లపాలెం యాదాద్రి పవర్ ప్లాంట్ లో వేల కోట్ల కాంటాక్ట్ పనులు చేసి ఆ బిల్లుల పైరవీలకు సరిపోయినావ్ ఇసుక దందా, కంకర దందా, భూ దందా చేసి ప్లాంట్ కింద భూములు కోల్పోయిన గిరిజనులకు ఇంటికొక్క ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేశారన్నారు.ఏ ఉరికి పోతే ఆ ఉరి బొడ్రాయి మీద ప్రమాణం చేసి చేస్తా అని చెప్పిన ప్రతి పనిని గాలికొదిలేసారన్నారు.దామరచర్ల,అడవిదేవులపల్లి మండలాల ఎత్తిపోతల పథకాలను పూర్తి చేస్తే ఓట్లకు వస్తానని తట్టెడు మట్టి కూడా తీయలేదు భాస్కర్ రావు ఓట్లకు రాకు నీకు ఓట్లు వేయడానికి ఎవరు సిద్ధంగా లేరన్నారు.పదేళ్లలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిన పాపాన పోలేదని, బిఆర్ఎస్ పని ముగిసిందన్నారు, చర్లపల్లి జైల్లో కెసిఆర్ కుటుంబానికి, నల్గొండ జిల్లా కారాగారంలో జగదీష్ రెడ్డికి, భాస్కర్ రావు మిర్యాలగూడ సబ్ జైల్లో ఉండే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు చిరుమరి కృష్ణయ్య, వేములపల్లి, దామరచర్ల, అడవీదేవులపల్లి మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు మాలి కాంతారెడ్డి, గాజుల శ్రీనివాస్, డి. బాలజీనాయక్, గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## చండూరులో జనసంఘ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుక

### బిజెపి మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు

### అనంతరం జీఎస్టీ తగ్గించిన ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు




నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి... జనసంఘ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ క్రమశిక్షణ సమయపాలన కలిగిన నేతగా పార్టీ అభివృద్ధి కోసం పటిష్టమైన పునాదులు వేశారని ఆయన సేవలను స్మరించుకున్నారు. ఏకాత్మమాతవతా వాదంతోనే మానవజన్మ పరిపూర్ణమవుతుందని, చిట్టచివరి పంక్తిలో కూర్చున్న చివరి వ్యక్తికి కూడా ఫలితాలు అందించినప్పుడే దేశం పురోగతి సాధించినట్లన్న దీన్ దయాళ్ మాటలు స్ఫూర్తి దాయకమన్నారు. అంత్యోదయ స్ఫూర్తితో దీన్ దయాళ్ జీ ఆశయాల సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జిఎస్టీ తగ్గింపు చేసి దేశ పౌరుల సంక్షేమానికి పాటుపడుతున్న భారత ప్రధాని నరేంద్ర మోదీజీ ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేశారు. సేవాపక్షంలో భాగంగా స్థానిక బస్టాండ్ సమీపంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి, కళ్ళెం సురేందర్ రెడ్డి, సామ వెంకట్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి, సోమ శంకర్, ఉపాధ్యక్షులు చెనగాని శేఖర్, పులకరం నాగరాజు, పల్లెగోని చంద్రమౌళి, కోశాధికారి మంచుకొండ సాగర్, బూత్ అధ్యక్షులు తోకల రవీందర్, దోటి కిరణ్, గన్నవరం నాగరాజు, పున్న అరుణోదయ, కారింగు శంకరయ్య, కారింగు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ధివిక్రయదారులకు ఆహార శుభ్రతపై శిక్షణా కార్యక్రమం




మిర్యాలగూడ , సెప్టెంబర్ 25:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని వీధి వ్యాపారులకు మున్సిపల్ మీటింగ్ హాలులో గురువారం ఆహార శుభ్రతపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమ ముఖ్య అతిథి జిల్లా మెప్మా కోఆర్డినేటర్ కె.శివాజీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకం పీఎం స్వా నీధి ఇప్పుడు లోక కళ్యాణ మేళలో భాగంగా ఆహార ఉత్పత్తులు చేస్తున్న చిరు వ్యాపారాలకు ఆహార శుభ్రత ప్రమాణాల సంస్థ(ఎఫ్ఎస్ఎస్ఎఐ) ద్వారా చిరు వ్యాపారులకు ఆహార శుభ్రతపై శిక్షణ ఇచ్చారు. శిక్షణకు మిర్యాలగూడ పట్టణంలోని 156 మంది వీధి వ్యాపారులు శిక్షణ కోఆర్డినేటర్ లచ్చిరాం మెప్మా టిఎంసి బక్కయ్య, సిఓలు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## ఉప్పల ట్రస్ట్ ద్వారా మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

కల్వకుర్తి, సెప్టెంబర్ 25 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామానికి చెందిన కొప్పు సాయిలు అనారోగ్య కారణాల వల్ల అకాల మరణం చెందారు. ఈ విషాద వార్తను గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మరియు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ , మృతుడి కుటుంబాన్ని వ్యక్తిగతంగా పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సామాజిక బాధ్యతగా బాధిత కుటుంబానికి అండగా ఉండటమే లక్ష్యంగా ఉప్పల ట్రస్ట్ పనిచేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల మాజీ కో-ఆప్షన్ సభ్యులు రుక్కుద్దీన్, బీఆర్ఎస్వి అధ్యక్షుడు దారమోని గణేష్, అలాగే పార్టీ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్, దేవయ్య, కృష్ణ, కుమారా, రత్నం వెంకటయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.




## సీసీ కెమెరాలను సీసీ ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్, ఎస్పీ శరత్ చంద్ర పవర్

దేవరకొండ సెప్టెంబర్ 25 వార్త మిర్రర్ దేవరకొండ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి దేవరకొండ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూనేరాల నియంత్రణతో పాటు నేరగాళ్లను గుర్తించడంలో సీసీ కెమెరాలు పోలీసు శాఖకు కీలకంగా ఉపయోగపడుతున్నాయన్నారు.రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ప్రతికెమెరాను అనుసంధానం చేసి భద్రతాపరమైన సమస్యలు తలెత్తినప్పుడు క్షణాల్లో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకునేలా ఏర్పాట్లు చేశారన్నారు. దేవరకొండ నియోజకవర్గంగలో గ్రామాలలో మరియు పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అదనపు ఎస్పీ మౌనిక, ఆర్డీవో రమణారెడ్డి మున్సిపల్ కమిషనర్ సుదర్శన్, తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి సిఐ వెంకట్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ పిఎసిఎస్చైర్మన్ దుదిపాల వేణుధర్ రెడ్డి భార్గవ్ సెక్యూరిటీ సిస్టం యజమాని భార్గవ్ కోలుకులపల్లి రమణ కొలుకులపల్లి కళ్యాణ్ ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.